Class X L2 TELUGU TELANGANA (089).docx - Google Docs

# MARKING SCHEME TERM - 2

CLASS - X 2021 - 22

089 - TELUGU TELANGANA

Marks: 40 TIME: 2HRS

10వ తరగతి - ద్వితీయ భాష - తెలుగు తెలంగాణ - ప్రశ్న పత్రము - మూల్యాంకన కరదీపిక

* 1. విభాగము - ఎ (అవగాహన ప్రతిస్పందన) 6మా
* 2. విభాగము - బి (స్వీయ రచన) 4మా
* 3. విభాగము - సి (వ్యాకరణము) 10మా
* 4. విభాగము - డి (సాహిత్యము) 20మా

1. ఈ జవాబు పత్రము 4 (నాలుగు) ఎ, బి, సి మరియు డి విభాగాలుగా విభజించబడింది.
2. అన్ని విభాగములు తప్పనిసరిగా రాయాలి.
3. ఒకటవ ప్రశ్న దగ్గర తప్ప, ప్రతి ప్రశ్న దగ్గర అంతర్గత ఐచ్ఛికము ఇవ్వబడినది. ఐచ్ఛికము నందు, నచ్చిన ప్రశ్నను ఎంపిక చేసుకోవచ్చు.
4. మొత్తము 12 ప్రధాన ప్రశ్నలు, 15 అంతర్గత ప్రశ్నలు ఇవ్వబడ్డాయి.
5. ప్రతి ప్రధాన ప్రశ్న దగ్గర ఇవ్వబడిన సూచనలను చదివి, అర్థం చేసుకొని విద్యార్థులచే రాయబడిన జవాబులను సరి చూచి తగిన మార్కులు ఇవ్వాలి.
6. అక్షర దోషాలు, భావ దోషాలు, వాక్యనిర్మాణం వంటివి దృష్టిలో ఉంచుకొని మూల్యాంకనం చేయాలి.
7. ఈ జవాబు పత్రంలో కేవలం జవాబులు మాత్రమే ఇవ్వబడ్డాయి.

(మూల్యాంకనము నందు పాటించవలసిన సాధారణ సూచనలు, నియమాలు.)

* అక్షర దోషాలకు, వాక్య దోషాలకు, భావ దోషాలకు మార్కులు తీయబడతాయి. ఇవి ప్రధానంగా ప్రశ్న జవాబులు, ప్రక్రియలలో ఎక్కువ.
* ప్రతిపదార్థములు అన్నీ సరైన జవాబులైతేనే పూర్తి మార్కులు ఇవ్వాలి.
* సంక్షిప్త జవాబుల విషయంలో ఈ దోషాలు మొత్తంగా 1/2 మార్కులకు మించరాదు.
* వ్యాసరూప సమాధాన ప్రశ్నలలో దోషాలకు మొత్తంగా 1 మార్కు మించి తీయరాదు.
* అసలు జవాబు లేని చోట, తగిన జవాబు కానిచోట పూర్తి మార్కులు ఇవ్వాల్సిన పని లేదు.
* ప్రతి జవాబు దగ్గర దానికి సంబంధించిన మూల్యాంకన సూచనలు ఇవ్వబడ్డాయి.

## విభాగము - ఎ

(అవగాహన - ప్రతిస్పందన)

https://docs.google.com/document/d/1DFy9QRXty-ZsfV6UY28-06X4wr7VvqdE/edit



collegedunia India's largest Student Review Platform

1. ఈ క్రింది గద్యాంశమును చదివి, దాని ఆధారంగా క్రింద ఇచ్చిన ప్రశ్నలకు తగిన జవాబులను ఒకటి లేదా రెండు వాక్యాలలో జవాబు పత్రంలో రాయాలి. 3X2 = 06మా

1. సురవరం ప్రతాపరెడ్డి గారు భావకవి, రామమూర్తి గద్వాల సిద్ధాంతి, వెర్రి వెంగళప్ప, చిత్రగుప్త, సంగ్రామ సింహ, యుగపతి అనే పేర్లతో గోల్కొండ పత్రికలో వ్యాసాలు రాశారు.
2. చక్కని దస్తూరి, చదువు మీదభక్తి, భవిష్యత్తుపై అచంచల విశ్వాసం, సూక్ష్మ గ్రహణశక్తి తండ్రి నుండి ప్రతాపరెడ్డికి అలవడిన గుణాలు.
3. భారతీయ సంస్కృతి, మన పండుగలు. ఏ పండుగలకు ఏమి చెయ్యాలి, పూర్వం ఆ పండుగలు ఎలా చేసేవారు, వారి స్థితిగతులు, వేషభాషలు, వాతావరణం అన్నీ కళ్ళకు కట్టినట్లుగా రాశారు.

## విభాగం -బి

## (స్వీయరచన )

**II. ఈ క్రింద ఇవ్వబడిన మూడు ప్రక్రియలలో ఒకదానికి జవాబు వ్రాయండి .** 1x4=4

**(అ) దినచర్య**

తేదీ వ్రాసినందుకు - 1/2మా

సమయం వ్రాసినందుకు - 1/2మా

విషయ విస్తరణ, సరళమైన భాష విరామచిహ్నాలు, వాక్యాల కూర్పు

అంశానికి తగిన భావ ప్రకటనకు - 3మా

**మొత్తం 4మా**

17-05-2012,

రాత్రి 09.00 గం.

ఈ రోజు నా జీవితంలో మరిచిపోలేని రోజు. ఆగష్టు 15న స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా మా పాఠశాలలో నిర్వహించిన వ్యాసరచన పోటీలలో ఎంతోమంది విద్యార్థులు పాల్గొన్నారు. ఆ పోటీలలో ప్రథమ బహుమతి గెలుచుకున్న విద్యార్థి వినయ్ అనే మాటలు మైకులో వింటుంటే పట్టలేని ఆనందం కలిగింది. నా కోరిక ఇన్నాళ్ళకు తీరింది. అందరిలో నా పేరు మారుమ్రోగుతుంటే చాలా గర్వంగా అనిపించింది. నిజానికి దీనికి కారణం మా ఉపాధ్యాయులు ఇచ్చిన ప్రోత్సాహం, మానాన్న గారి దిశా నిర్దేశం.

నా కృషిని న్యాయ నిర్ణేతలు గుర్తించారు. కావున నా యీ కృషిని పెంపొందించుకొని ముందుకు సాగుతాను. నా తల్లిదండ్రులు, తోటి విద్యార్థులు నన్ను అభినందిస్తుంటే నా ఆనందానికి హద్దులు లేవు.

- వినయ్

**ఆ) వార్తా నివేదిక**



*These answers are meant to be used by evaluators.
collegedunia India's largest Student Review Platform

| | |
|---|---|
| ఊరు పేరు, తేదీ వ్రాసినందుకు | 1/2మా |
| శీర్షిక వ్రాసినందుకు | 1/2మా |
| విషయానికి, వ్యక్తీకరణకు | 3మా |
| **మొత్తం** | 4మా |

## మంచినీటి కొరత

హైదరాబాద్, మే 17 :- హైదరాబాదు పంజాగుట్ట ప్రాంతం. తీవ్రమైన మంచినీటి సమస్యను ఎదుర్కొంటుంది. ఈ ప్రాంతం లోని ప్రజలు మంచినీటి సరఫరా సక్రమంగా లేనందువల్ల నానా ఇబ్బందులు పడుతున్నారు. ప్రజలు తాగేందుకు చుక్క నీరు దొరకక అల్లాడిపోతున్నారు. అపార్టుమెంటు సంస్కృతి వచ్చిన తరువాత సమస్య తీవ్రరూపం దాల్చింది. ఎన్నికల సమయంలో రాజకీయ నాయకులు తమ వాగ్దానాలను నెరవేరుస్తామని ఉపన్యాసాలలో పేర్కొంటారు. కాని అవి నీటిమీద రాతలే అయినవి.

సకాలంలో నీటి సరఫరా జరిగేటట్లు అధికారులు చర్యలు తీసుకోవాలి. పగిలిన పైపులను మరమ్మత్తులు చేయించాలి. డ్రైనేజ పైపులు పగిలి మురుగు నీరు మంచినీటి పంపుల్లోకి రాకుండా చర్యలు తీసుకోవాలి. భూగర్భ జలాలు అడుగంటి పోకుండా జాగ్రత్త వహించాలి. అధికారులు, ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి ఈ సమస్యకు సత్వర పరిష్కారం చూపించాలి.

### (ఇ) లేఖారచన

| | |
|---|---|
| తేదీ, స్థలం వ్రాసినందుకు | 1/2మా |
| సంబోధన వ్రాసినందుకు | 1/2మా |
| విషయ విస్తరణ, సరళమైన భాష విరామచిహ్నాలు, వాక్యాల కూర్పు | |
| అంశానికి తగిన భావ ప్రకటనకు | 2మా |
| వ్రాసిన వారి చిరునామా వ్రాసినందుకు | 1/2మా |
| కవరుపై చిరునామా వ్రాసినందుకు | 1/2మా |
| **మొత్తం** | 4మా |

మహబూబ్ నగర్,
తేది: 17-5-2002.

ప్రియమైన మిత్రురాలు అనూషకు


*These answers are meant to be used by evaluators.
collegedunia India's largest Student Review Platform

నీ మిత్రురాలు హర్షిత వ్రాయునది. నేను క్షేమము. నీవు క్షేమమని తలుస్తున్నాను. ఈ మధ్యకాలంలో ప్రజల్ని కరోనా వ్యాధి చాలా భయానికి గురిచేసింది. దశలవారీగా వచ్చిన ఈ కరోనా ఎంతోమంది ప్రజల ప్రాణాల్ని బలిగొన్నది. ఈ వ్యాధి వ్యాపించకుండా ఉండడానికి కొన్ని జాగ్రత్తలను ప్రజలు పాటిస్తే సురక్షితంగా ఉంటారు. భౌతిక దూరం తప్పనిసరిగా పాటించాలి. ముఖానికి మాస్కు ధరించాలి. శానిటైజర్ తో చేతులు తరచూ శుభ్రం చేసుకోవాలి రద్దీ ప్రదేశాల్లో తిరగకూడదు. ఇతరులకు దగ్గరగా వుంటూ సంభాషించకూడదు వ్యాక్సిన్లు తప్పనిసరిగా వేసుకోవాలి. సాధ్యమైనంతవరకు దూర ప్రయాణాల్ని తగ్గించుకోవాలి. సినిమాహాళ్ళు షాపింగసముదాయాలు భౌతిక దూరాన్ని పాటించేలా జాగ్రత్తలు వహిస్తూ నడపాలి.

కరోనా పట్ల నిర్లక్ష్యం వ్యక్తికి కాదు, వ్యవస్థకే ప్రమాదమని గుర్తించాలి. ఈ విధంగా కరోనా మహమ్మారి పట్ల జాగ్రత్తలు పాటిస్తూ వుంటే మనం సురక్షితంగా వుండడంతో పాము ఇతరుల్ని కూడా సురక్షితంగా ఉంచిన వారమవుతాము .

ఇట్లు
నీ మిత్రురాలు,
హర్షిత,
10వ తరగతి,
ప్రభుత్వ బాలిక ఉన్నత పాఠశాల,
మహబూబ్ నగర్ జిల్లా.

చిరునామా:-
అనూష,
10వ తరగతి,
సావిత్రి బాయి పూలే బాలికా పాఠశాల,
నల్గొండ జిల్లా.

విభాగం - సి (వ్యాకరణము )

III. **ఈ క్రింది వానిలో ఒక వాక్యం నుండి సరైన పర్యాయపదాలు గుర్తించి వ్రాయండి.**

**1x2=2**

1. ఖడ్గం, కృపాణం, కత్తి


*These answers are meant to be used by evaluators.
collegedunia India's largest Student Review Platform

2. పోరు, యుద్ధం, సమరం

**(ఈ జవాబులో ఏ రెండు వ్రాసినప్పటికీ పూర్తి మార్కులు ఇవ్వాలి )**

**IV. ఈ క్రింది వానిలో ఒక పద్యపాదానికి గురులఘువులు గుర్తించి, గణ విభజన చేసి ఆ పద్య నియమాలను మీ జవాబు పత్రం లో వ్రాయండి.** 2x1 =2

III IUI UII IUI IUI IUI UIU

1. తనకు ఫలంబు లేదని యెదం దల పోయుడు కీర్తి గోరునా

* ఈ పద్యపాదము చంపకమాల ఛందస్సుకు చెందినది.

* చంపకమాలలో (4) నాలుగు పాదములు ఉంటాయి.

* ప్రతిపాదము లోనూ 21 అక్షరాలు ఉంటాయి.

* ప్రతిపాదము లోనూ వరుసగా న, జ, భ, జ, జ, జ, ర అనే గణాలు ఉంటాయి.

* ప్రతిపాదము లోనూ 1 నుండి 11వ అక్షరానికి యతి చెల్లుతుంది.

* ప్రాస నియమం ఉన్నది.

UII UIU III UII UII UIU IU

2. భూషలు గావు మర్త్యులకు భూరిమయాంగద తారహారముల్

* ఈ పద్యపాదము ఉత్పలమాల ఛందస్సుకు చెందినది.

* ఉత్పలమాలలో (4) నాలుగు పాదములు ఉంటాయి.

* ప్రతిపాదము లోనూ 20 అక్షరాలు ఉంటాయి.

* ప్రతిపాదము లోనూ వరుసగా భ, ర, న, భ, భ, ర, వ అనే గణాలు ఉంటాయి.

* ప్రతిపాదము లోనూ 1 నుండి 10వ అక్షరానికి యతి చెల్లుతుంది.

* ప్రాస నియమం ఉన్నది.

**V. ఈ క్రింది సమాసములలో ఒకదానిని స్వీకరించి అడిగిన విధంగా జవాబును మీ జవాబు పత్రంలో వ్రాయండి.** 2x1 =2

(ప్రతి జవాబులోనూ రెండేసి భాగాలు ఉన్నాయి. ఒకటి రాస్తే 1 మార్కు ఇవ్వవచ్చు.)

1.ముక్కంటి - మూడు కన్నులు కలవాడు - బహువ్రీహి సమాసం.

బహువ్రీహి సమాసం లక్షణం:- అన్య పదార్థ ప్రాధాన్యం కలది.

2. సీతారాములు - సీతయును, రాముడును - ద్వంద్వ సమాసం



*These answers are meant to be used by evaluators.
collegedunia India's largest Student Review Platform

ద్వంద్వ సమాసం లక్షణం:- ఉభయపదార్థ ప్రాధాన్యము కలది.

**VI. ఈ క్రింది జాతీయాల లో ఒకదానికి అర్థం వ్రాసి సొంత వాక్యంలో ప్రయోగించండి.**

1x 2 = 2

1. అండదండలు:- సహాయ సహకారాలు, ముఖ్యమైన సమయంలో చేసే సహాయం.

సొంత వాక్యం - ప్రకృతి వైపరీత్యాలు సంభవించినపుడు ప్రభుత్వం యొక్క అండదండలు. ప్రజలకు ఉంటాయి.

2. భగరీత ప్రయత్నం:- కార్యసాధనకై ఎన్ని కష్టాలైన సహించటం, గట్టిప్రయత్నం, తీవ్రమైన కృషి

సొంతవాక్యం :- తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకై భగీరధ ప్రయత్నం జరిగింది.

**VII. ఈ క్రింది సామెతలలో ఒక దానికి అర్థం లేదా సందర్భాన్ని వ్రాయండి. 1x2=2**

1. ఉట్టి కెక్కలేనమ్మ స్వర్గానికెక్కినట్లు:- తాహతుకు మించి ప్రయత్నించడం,

* చిన్న విజయాలు సాధించలేనివారు ఘన విజయాలు సాధిస్తారా ? సాధించ లేరనే సందర్భంలో ఈ సామెతను వాడతారు

2. ఊళ్ళో పెళ్ళికి కుక్కల హడావిడి. తనకు సంబంధించిన విషయంలో అతిగా స్పందించటం.

* సంబంధం లేని విషయం పట్ల ఉత్సాహం చూపించే సందర్భంలో ఈ సామెతను వాడతారు.

**(జాతీయాలు, సామెతల విషయంలో విద్యార్థి స్వీయ స్వేచ్ఛకు అవకాశం ఇవ్వాలి. అడిగిన ప్రశ్నకు దగ్గర అర్థాన్ని, వాక్య ప్రయోగాన్ని పరిశీలించి మార్కులు ఇవ్వాలి. భాషా అక్షర దోషాలు చూడబడతాయి.)**

## విభాగం - డి (సాహిత్యము)

**VIII. ఈ క్రింది ప్రశ్నలలో రెండింటికి 3,4 వాక్యాలలో జవాబు వ్రాయండి.**

**(నాలుగు ఇవ్వబడ్డాయి. రెండు వ్రాయాలి.)** 2x2=4

**(క్రింద ఇవ్వబడినవి జవాబులలో తప్పనిసరిగా ఉండవలసిన ముఖ్యమైన విషయాలు. వీటిని ప్రధానంగా చేసుకొని విద్యార్థి వ్రాసిన జవాబును దిద్దవలసి ఉంటుంది. రెండు మార్కులవి మరియు పాఠ్యాంశ ప్రశ్నలు కాబట్టి, కనీసం రెండు లేదా మూడు ముఖ్యమైన పాయింట్లు ఉండడం తప్పనిసరి. సుమారు 60 పదాల్లో జవాబులు వ్రాయాలి.)**

1.అక్షర దోషాలు-1/2 భాష, శైలి -1/2 విషయ వివరణ -1



*These answers are meant to be used by evaluators.
collegedunia India's largest Student Review Platform

ఆజంఖాన్ ఒక ఇంజనీరు. అతడే గోలకొండ పట్టణ నిర్మాణ పథకపు రూపకర్త. ఇతడు పట్టణం యొక్క రూపురేఖలను తీర్చిదిద్దినాడు. విశాలమైన రహదార్లు, అందమైన భవనాలతో పట్టణానికి చక్కని రూపాన్ని, -మూడు ప్రహారీలతో రక్షణ వ్యవస్థను కల్పించినాడు.

ఉమ్రావులు, మంత్రులు, సైన్యాధ్యక్షులు, సామాన్య ప్రజల నివాసాలకు విశాలమైన వసతి సౌకర్యాలు కల్పించాడు. మిద్దెతోటలు, ఉద్యానాలతో నగరానికి చక్కని రూపసౌందర్యాలను అందించాడు. గోలకొండ దుర్గం మూడు కోటలు, ఏడుమైళ్ళ కైవారం 87 బురుజులుతో ఉంటుంది. పట్టణంలో నగీనాబాగ్, షాహిమహలు, దిల్ కుషా అనే రాజభవనాలు ఉండేవి. మిద్దె తోటలు, అందమైన ఉద్యాన వనాలు ఉండేవి.

**2. అక్షర దోషాలు-1/2 భాష, శైలి -1/2 విషయ వివరణ -1**

బియ్యము, జొన్నలు, గోధుమలు,చందనము,సీసము,తగరము, కస్తూరి,చైనా పట్టు గుడ్డలు ,కర్పూరము, గాజు సామాన్లు, సువాసన ద్రవ్యములు మొదలగు వస్తువులు గోలకొండ పట్టణానికి దిగుమతి అవుతుండేవి.

**3. అక్షర దోషాలు-1/2 భాష, శైలి -1/2 విషయ వివరణ -1**

పత్రికల్లోని సంపాదకీయాలలో సృజనాత్మక శైలి వాడాలి. వార్త రచనలు సూటిగా, స్పష్టంగా ఉండాలి. వార్తలు ప్రజల పట్ల బాధ్యతాయుతంగా వ్రాయాలి. సంపాదకీయంలో రచన సరళంగా, సూటిగా, స్పష్టంగా ఉండాలి. అటు వార్తల లోనూ, ఇటు సంపాదకీయాల లోనూ పాఠకునికి ఆసక్తిని కలిగించే ఎత్తుగడ, వివరణ, ముగింపు తప్పనిసరిగా ఉండాలి. సంపాదకీయాలు జాతీయాలు, సామెతలతో నర్మగర్భంగా వ్రాస్తారు. వార్తా రచనలలో పెద్ద మాటలను అనవసరంగా ఉపయోగించకూడదు.

**4. అక్షర దోషాలు-1/2 భాష, శైలి -1/2 విషయ వివరణ -1**

సంపాదకీయాలలో వ్రాసే భాష సరళంగా, సూటిగా, స్పష్టంగా ఉండాలి. చదవగానే పాఠకులకు సులభంగా అర్థమయ్యేలా ఉండాలి. శైలి సృజనాత్మకంగా ఉండాలి. సంపాదకీయంలో పాఠకులకు ఆసక్తిని కలిగించే ఎత్తుగడ, వివరణ, ముగింపు అవసరం. సంపాదకీయం పత్రికకు హృదయం లాంటిది. ప్రజా సమస్యల గురించి వివరించి, వాటికి పరిష్కార మార్గాలు చూపించే విధంగా సంపాదకీయాలు నిర్మాణాత్మక పాత్ర పోషించేలా వ్రాయాలి.

**IX. ఈ క్రింది ప్రశ్నలలో ఒకదానికి సమగ్రమైన జవాబు రాయండి. 1x4=4**

**( క్రింద ఇవ్వబడిన జవాబులలో తప్పనిసరిగా ఉండవలసిన ముఖ్యమైన విషయాలు. వీటిని ప్రధానంగా చేసుకుని విద్యార్థి వ్రాసిన జవాబును దిద్దవలసి ఉంటుంది. నాలుగు మార్కులవి మరియు పాఠ్యాంశ ప్రశ్నలు కాబట్టి, కనీసం నాలుగ్గు లేదా ఐదు ముఖ్యమైన పాయింట్లు ఉండడం తప్పనిసరి. సుమారు 100 పదాల్లో జవాబులు రాయాలి.)**

*జవాబులలో ఇవి కాక అదనపు సమాచారం వ్రాసినా, సరిచూసి మార్కులు ఇవ్వాలి.

1. అక్షర దోషాలు-1/2 భాష, శైలి -1/2 విషయ వివరణ -3


*These answers are meant to be used by evaluators.
collegedunia India's largest Student Review Platform

దక్షిణ భారతదేశంలోనే ప్రసిద్ధి గాంచినది గోలకొండ పట్టణం. గోలకొండ పట్టణ నిర్మాణ పథకాన్ని ఆజంఖాన్ అనే ఇంజనీరు తయారు చేశాడు. గోల్కొండ పట్టణం లో విశాలమైన వీధులు ఉండేవి. పట్టణాల్లో రాజభవనాలు పడమటివైపు ఉండేవి. తూర్పు దక్షిణ ప్రాంతాలలో ప్రజలు నివసించేవారు.

గోలకొండ పట్టణాన్ని అభివృద్ధి పరచటం లో మొదటి నవాబైన కులీ కుతుబ్ షా, నాల్గవ వాడైనా ఇబ్రహీం కుతుబ్ షా, ఐదవ వాడైనా మహమ్మద్ కులీ కుతుబ్ షా, ఏడవ వాడైన అబ్దుల్లా కుతుబ్ షా చాలా శ్రద్ధ వహించారు.

ఇబ్రహీం కుతుబ్ షా కోటలోపల కచ్చేరి భవనాలు, దేవాలయాలు, భిక్షా గృహాలు, అందమైన ఉద్యానవనాలు, పాఠశాలలు, స్నాన మందిరాలు అని మొదలైనవి నిర్మించారు. నగీనా బాగ్ అనే అందమైన ఉద్యానవనం, షాహి మహల్ అనే రాజ సౌధాలు ఆనాటి ఇంజనీర్ల ప్రతిభకు చక్కని ఉదాహరణలుగా చెప్పవచ్చు.

దిల్ కుషా అనే అందమైన భవనాన్ని నిర్మించారు. యుద్ధ భటులకు రెండు బారకాసులు నిర్మించారు. గోలకొండ పట్టణంలో ఆకర్షణీయమైన మిద్దెల తోటలు నిర్మించారు. ఆ రోజుల్లో గోల్కొండ పట్టణంలో 40 వేల ఇళ్లు ఉండేవి. రెండు లక్షల మంది ప్రజలు నివసించేవారు.

గోలకొండ పట్టణం లో అన్ని రకాల వస్తువులకు మార్కెట్లు ఉండేవి. ఇక్కడి వర్తకులు దేశ విదేశీ వ్యాపారం సాగించేవారు. అందుకే ఇబ్రహీం కుతుబ్ షా కాలంలో తెలంగాణ ఈజిప్టు వలె ప్రపంచపు అంగడి గా ఉండేది. ఇక్కడ నైపుణ్యం గల శిల్పులు, చిత్రకారులు ఉండేవారు.

బియ్యం, గోధుమలు మొదలైన నిత్యావసర వస్తువులతో పాటు అన్ని రకాల సుగంధ ద్రవ్యాలు కూడా గోల్కొండ పట్టణం లో లభించేవి. ఆనాటి కాలంలో హొను, పణములు వంటి కరెన్సీ వాడుకలో ఉండేది.

గోలకొండ పాదుషాలలో ఇబ్రహీమ్ పాదుషా విద్యా ప్రియుడు. ఆయన హిందూ, మహమ్మదీయ కవి పండితులను పోషించాడు. అద్ధంకి గంగాధర కవి "తపతీ సంహారణోపాఖ్యానం" అనే కావ్యాన్ని రచించి ఇబ్రహీం పాదుషాకు అంకితమిచ్చాడు. ఈ పాదుషా అసూరి మరింగంటి సింగరాచార్యులు అనే మహాకవిని అగ్రహారాలు, ఉత్తమ గజాశ్వాలు మొదలైన వాటితో సత్కరించాడు. ఈ రాజు సేనాని అయిన అమీర్ ఖాన్ మొట్టమొదటి అచ్చతెనుగు కావ్యమైనా యాయతి చరిత్ర కృతిని స్వీకరించాడు. ఆ కావ్యాన్ని వ్రాసిన పొన్నగంటి తెలగనను ఈ రాజు సత్కరించాడు.

ఏడవ పాదుషా విజ్ఞానశాస్త్రాలు, లలితకళలు, సాహిత్యాన్ని వృద్ధి చేయటానికి ప్రయత్నించాడు.

గోలకొండ పట్టణంలో 1589 లో మహామారి వ్యాధి సంభవించింది. లెక్కలేనంత మంది చనిపోయారు.చివరకు కొందరు సాధువులు, పీర్ల పంజాలు, తాబూతులు పట్టుకొని భజన చేస్తూ ఊరేగారు. దాని ఫలితంగా ఆ మహామారి పీడ వదిలింది. ఆ జ్ఞాపకానికి గుర్తుగా మహమ్మద్ కులీ కుతుబ్ షా 1591లో హైదరాబాదులో తాబూతు ఆకారంలో చార్మినార్ ను నిర్మించారు.


*These answers are meant to be used by evaluators.
collegedunia.com India's largest Student Review Platform

250 సంవత్సరాలు సకల సంపదలతో విలసిల్లిన గోలకొండ పట్టణాన్ని 1687 వ సంవత్సరంలో ఔరంగజేబు చక్రవర్తి చేయించి, సర్వ నాశనం చేశాడు.

**2. అక్షర దోషాలు-1/2 భాష, శైలి -1/2 విషయ వివరణ -3**

తెలంగాణ పోరాటం గమ్యాన్ని ముద్దాడిన క్షణం. జాతి చరిత్రలో అరుదైన క్షణం. అత్యద్భుతమైన క్షణం. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన వేళ మూడు తరాల బిడ్డల కండ్ల నుండి భావోద్వేగంతో బాష్పాలు రాలాయి. 1969 ఉద్యమం, మలిదశ పోరాటం, పతాకస్థాయి ఘట్టాలు, లాఠీలు, తూటాలు, గాయాలు ఇట్లా ఎవరి జ్ఞాపకాలు వారివి. ఆనందోత్సాహాలతో పాటు, పోరాట జ్ఞాపకాలు కూడా ముసురుకొని హృదయాలను ఆర్ద్రంగా మార్చాయి. అందుకే తెలంగాణ ఏర్పాటును ఒక అద్భుతమైన ఘట్టంగా అనుకుంటున్నారు.

**X.ఈ క్రింది పద్యాలలో ఒకదానికి అన్వయ క్రమంలో ప్రతిపదార్థం వ్రాయండి. 1x4=4**

**(రెండు ఇవ్వబడ్డాయి. ఒకటి వ్రాయాలి.)**

**1. ఊరూరం జనులెల్ల.................... శ్రీకాళహస్తీశ్వరా!**

*** ప్రతి పదార్థము -4M**

| | |
|---|---|
| 1.శ్రీకాళహస్తి + ఈశ్వరా! | = శ్రీకాళహస్తి క్షేత్రంలో వెలసిన ఓ ఈశ్వరా! |
| 2. ఊరు + ఊరన్ | = ప్రతి గ్రామంలోను |
| 3.జనులు + ఎల్లన్ | = ప్రజలందరూ |
| 4. భిక్షము + ఇడరు + ఓ | = అడిగితే భిక్షము పెట్టరా? |
| 5. ఉండన్ | = నివసించడానికి |
| 6.గుహల్ | = కొండగుహలు |
| 7. కలవు + ఓ | = లేకున్నవా? |
| 8. చీర + అనీకము | = అసంఖ్యాక మైన చీరలు. |
| 9. వీధులన్ | = రాచవీధులలో ( అంగడిలో ) |
| 10.దొరకదు + ఓ | = దొరకకపోదు కదా! |
| 11. శీత | = చల్లనైన |
| 12.అమృత | = తియ్యనైన (అమృతంవంటి) |
| 13. స్వచ | = నిర్మలమైన (స్వచ్ఛమైన) |
| 14. వా:పూరంబులు | = నీటి ప్రవాహములు |
| 15.ఏలన్ | = సెలయేళ్ళలో, ఏరులలో |
| '16. పారదు + ఓ | =ప్రవహించుట లేదా? |



*These answers are meant to be used by evaluators.
collegedunia India's largest Student Review Platform

17. తపసులన్ =తపస్సుచేసికొనే మునులను

18. ప్రోవంగన్ = రక్షించడానికి

19 నీవు =నీవు

20.ఓపవు + ఓ =సిద్ధంగా లేవా?

21.జనుల్ =ప్రజలందరు

22.రాజులన్ =రాజులను

23. చేరన్ = ఆశ్రయించడానికి

24.పోవుదురు + ఏల =ఎందుకు వెడతారో కదా!

**2. వేద పురాణ .............. ఘల్లు ఘల్లనన్**

*** ప్రతి పదార్థము -4M**

1.వేద =వేదములయందు

2.పురాణ =పురాణములయందు

3.శాస్త్ర =శాస్త్రములయందు ప్రతిపాదింపబడిన

4.పదవీ =మార్గమునకు

5.నదవీయసి + ఐన =మిక్కిలి దూరము నందు లేని

6.పెద్దముత్తైదువ = పెద్దదైన పురంధ్రి

7.కాశీనగర =కాశీకానగరము అనెడి

8.హాటకపీఠ =స్వర్ణపీఠము యొక్క

9.శిఖ =శిఖరమందు

10.అదిరూఢ =అధిరోహించియున్న

11.ఆ+ఆదిమ శక్తి =ఆ ఆదిశక్తి స్వరూపిణి

12.హస్తసంజ్ఞా =చేతిసంజ్ఞయందు వెల్లడి అవుతున్న

13.ఆదర =ఆదరముతో కూడిన

14.లీలన్ =విలాసముతో

15.రత్న =రత్నములతో

16.ఖచిత =పొదగబడిన

17.ఆభరణంబులు =నగలు



*These answers are meant to be used by evaluators.
collegedunia India's largest Student Review Platform

18.ఘల్లు ఘల్లనన్ =గల్లు గల్లుమని శబ్దము చేస్తుండగా

19.సంయమివరా =ఓ మునీశ్వరా!

20.ఇటురమ్ము + అని = ఇలారమ్మని

21.పిల్చెన్ =పిలిచింది

**XI. ఈ క్రింది ప్రశ్నలలో ఒకదానికి సమగ్రమైన జవాబు రాయండి. 1x4=4**

**( క్రింద ఇవ్వబడిన జవాబులలో తప్పనిసరిగా ఉండవలసిన ముఖ్యమైన విషయాలు. వీటిని ప్రధానంగా చేసుకుని విద్యార్థి వ్రాసిన జవాబును దిద్దవలసి ఉంటుంది. నాలుగు మార్కులవి మరియు పాఠ్యాంశ ప్రశ్నలు కాబట్టి, కనీసం నాలుగు లేదా ఐదు ముఖ్యమైన పాయింట్లు ఉండడం తప్పనిసరి. సుమారు 100 పదాల్లో జవాబులు రాయాలి.)**

***జవాబులలో ఇవి కాక అదనపు సమాచారం వ్రాసినా, సరిచూసి మార్కులు ఇవ్వాలి.**

**1. అక్షర దోషాలు-1/2 భాష, శైలి -1/2 విషయ వివరణ -3**

వ్యాస మహర్షి సమస్త విద్యలకు గురువు. ఆయన ఒకరోజు శిష్యులతో కలిసి, కాశీ పట్టణం లోని బ్రాహ్మణ వీధుల్లో భిక్ష కోసం ఇల్లిల్లూ తిరగసాగాడు. కానీ ఏ ఒక్కరూ భిక్ష సమర్పించలేదు. సూర్యాస్తమయం అయింది. ఆ రోజు ఉపవాసం ఉండి మర్నాడు భిక్షాటనం చేయసాగాడు. విశ్వనాథుని మాయ వల్ల ఆ రోజు కూడా భిక్ష దొరకలేదు. దాంతో వ్యాసుడు బాధపడి, కోపంతో భిక్ష పాత్రను ముక్కలు ముక్కలయ్యేటట్లు నట్ట నడి వీధిలో విసిరికొట్టి ఆవేశంతో "కాశీ పట్టణం లో నివసించే వారికి మూడు తరాల దాకా ధనం, విద్య, మోక్షం లేకుండు గాక "అని శపించబోయాడు.

ఆ సమయంలో పార్వతీదేవి ఒక సామాన్య బ్రాహ్మణ స్త్రీ వేషం లో వచ్చింది. వ్యాసుడిని మందలించి తమ ఇంటికి భోజనానికి రమ్మని ఆహ్వానించింది. అయితే సూర్యాస్తమయం అవుతోందని, తనకు 10 వేల మంది శిష్యులు ఉన్నారనీ, వారు తినకుండా తాను భుజించనని వ్యాసుడు ఆమెతో బదులు చెప్పాడు. అప్పుడు పార్వతీదేవి విశ్వనాథుని దయవల్ల ఎంతమంది అతిథులు వచ్చినా కామధేనువు స్వాధీనమైనట్లుగా కోరిన పదార్థాలన్నీ తాను వెంటనే ఏర్పాటు చేస్తాననీ, శిష్యులను తీసుకుని రమ్మని అంది. అలాగేనని వ్యాసుడు శిష్య సమేతంగా గంగానదిలో స్నానం చేసి వచ్చాడు. పార్వతీదేవి వారికి ఎదురేగి ఆహ్వానించి భోజన శాలలో భోజనం వడ్డించింది.

**2.అక్షర దోషాలు-1/2 భాష, శైలి -1/2 విషయ వివరణ -3**

శతం అంటే వంద. వందకు పైగా పద్యాలు కలిగిన దానిని శతకం అంటారు. తెలుగులో వృషాధిప శతకం మొట్టమొదటిది. దీనిని పాల్కురికి సోమన (1160-1240) 13వ శతాబ్దిలో రచించాడు. అప్పటి నుండి ఇప్పటి వరకు ఎంతోమంది కవులు శతకాలు వ్రాసారు. వ్రాస్తున్నారు. శతకాలలోని నీతీ, రీతి సర్వకాల సర్వావస్థల యందు ఉపయోగపడతాయి.


*These answers are meant to be used by evaluators.
collegedunia India's largest Student Review Platform

1. ఈశ్వరుని పూజకు సత్యం, దయ, ఏకాగ్రత, యోగం అనేవి ముఖ్యమని శతకకర్త చెప్పారు. ఈశ్వరుని పూజకే కాదు. ఏ విషయంలోనైనా పై లక్షణాలు ఉంటే విజయం సాధించవచ్చు. కాబట్టి ఇవి నేటి కాలానికి వర్తిస్తాయి.

2. గురువును గౌరవించే వాడు, దాన గుణం కలిగిన వాడు, భుజబలంతో విజయాన్ని సాధించే వారు, మంచి మనస్సు గల పండితుడు సంపద లేకపోయినా ప్రకాశిస్తాడు. ఈ లక్షణాలు ఉన్నవారు ఈనాటి కాలంలో కూడా రాణించవచ్చు.

3. విష్ణు భక్తులను నిందించకుండా ఉంటే అనేక గ్రంథాలు చదివినట్లే. భిక్షమిచ్చేవారిని ఆపకుంటే దానం చేసినట్లే. మంచి వారిని మోసం చేయకుండా ఉంటే గొప్ప బహుమతి ఇచ్చినట్లే. దేవతా మాన్యాలను ఆక్రమించకుండా ఉంటే అది బంగారు ధ్వజస్తంభం తో కూడిన గుడి కట్టించినట్లే. ఇతరులకు వర్షాశనం రాకుండా చేయకుంటే చాలు, తన పేరుతో సత్రాలు కట్టించినట్లే అవుతాయని శతకకర్త చెప్పాడు. ఈ విషయాలన్నీ నేటి కాలానికీ వర్తిస్తాయి.

4. జనుల దీనస్థితిని రూపుమాపి, అందరికీ ఆనందమైన జీవితాన్ని పంచి మాతృ దేశ గొప్పతనాన్ని వ్యాపింప చేసిన వారే గొప్పవారు అవుతారు అని కవి చెప్పారు ఇది ఇప్పటికీ వర్తిస్తుంది.

5.మంచి మిత్రుడు మంచి పుస్తకం మాదిరిగా సహకరిస్తాడు అనే నీతిని తెలుసుకోవటం ఇప్పటికీ అవసరమే.

6.మానవ రూపంలోని రాక్షసులు ఎలా ఉంటారో శతకకర్త చెప్పారు. ఆ లక్షణాలు తెలుసుకుంటే వాటికి దూరంగా ఉండి మానవత్వం ఉన్న మంచివాళ్లుగా మారడానికి దోహద పడుతుంది. కాబట్టి ఈ విషయాలన్నీ నేటి కాలానికి కూడా అన్వయించుకుని ప్రయోజనాలు పొందవచ్చు.

**XII.కింది ఉపవాచక ప్రశ్న లలో ఒక దానికి జవాబు రాయండి. 1x4=4**

**1.అక్షర దోషాలు-1/2 భాష, శైలి -1/2 విషయ వివరణ -3**

వాలి సుగ్రీవులిద్దరు అన్నదమ్ములు వాలి మహా బలశాలి. ఒక రోజు వాలిని మాయావి అనే రాక్షసుడు యుద్ధానికి పిలుస్తాడు. ఆ మాయావితో యుద్ధం జరిగే సమయంలో సుగ్రీవుడు వాలి చనిపోయాడని భావించి కిష్కింధకు వచ్చాడు. జరిగిన విషయం చెప్పగా మంత్రులు సుగ్రీవుడిని కిష్కింధకు రాజుని చేశారు. తర్వాత వాలి వచ్చి సుగ్రీవుడు రాజుగా ఉన్నందున కోపించి అతనిని రాజ్య భ్రష్టునిగా చేసి సుగ్రీవుని భార్య రుమ ను అపహరించాడు.

సుగ్రీవుడు ప్రాణభీతితో పారి పోయి భూమండలమంతా తిరిగి ఋష్యమూక పర్వతం చేరుకున్నాడు. వాలి ఋష్యమూకంపై కాలు పెడితే మరణిస్తాడని మతంగ మహర్షి శపించాడు. అందువల్ల ఆ పర్వతానికి వాలి రాలేడు.

రామ లక్ష్మణులు సీతాదేవిని వెదుకుతూ ఋష్యమూక పర్వత సమీపానికి వచ్చారు. ధనుర్బాణాల్ని ధరించిన రామ లక్ష్మణుల్ని చూసి వారు వాలి అనుచరులని, తనను చంపడానికి వచ్చారని భయపడతాడు సుగ్రీవుడు. తన మంత్రి హనుమను రామ లక్ష్మణుల వద్దకు పంపి వారి వివరాలు తెలుసుకొమ్మంటాడు. హనుమంతుడు వారి వివరాలు


*These answers are meant to be used by evaluators.
collegedunia India's largest Student Review Platform

తెలుసుకొని సుగ్రీవుని వివరాలు తెల్పుతాడు. రామ లక్ష్మణులకు సుగ్రీవునితో మైత్రిని కలిగిస్తాడు. రాముడు వాలిని వధిస్తానని మాట ఇచ్చాడు. వానరులను పంపి సీతాన్వేషణకు సాయపడతానని సుగ్రీవుడు మాట ఇచ్చాడు.

రాముని మాట పై సుగ్రీవుడు వాలిని యుద్ధానికి పిలిచాడు. వాలి సుగ్రీవు లిద్దరూ ఒకే పోలిక . అందువల్ల రాముడు సుగ్రీవుని మెడలో నాగకేసరపు లతను వేయించాడు. ఓడి పోయిన సుగ్రీవుడు మరల వాలిని యుద్ధానికి పిలిచాడు. రాముడు విషసర్పం వంటి బాణంతో వాలిని సంహరించాడు. వాలి తన మెడలోని సువర్ణమాలను సుగ్రీవునికిచ్చి, తార అంగదుల బాధ్యతను సుగ్రీవునికి అప్ప చెప్పి మరణించాడు.

**2.అక్షర దోషాలు-1/2   భాష, శైలి -1/2   విషయ వివరణ -3**

హనుమంతుని భుజాల పై కూర్చుని రాముడు రావణునితో యుద్ధం చేశాడు. రాముని పరాక్రమం ముందు రావణుని ధనస్సు, కిరీటం దాసోహమయ్యాయి. రాముడు రావణునిపై దయతలచి నీవు యుద్ధంలో అలిసి పోయావు విశ్రాంతి తీసుకుని రేపు రా. నా బలం తెలుస్తుంది అన్నాడు .

మరునాడు రాముడు కుంభకర్ణుని ఇంద్రాస్త్రంతో సంహరించాడు. కుంభకర్ణుని మరణ వార్త విని రావణుడు విచారించాడు. లక్ష్మణుడు అతికాయుడిని బ్రహ్మ స్త్రం తో ఇంద్ర జిత్తుని ఐంద్రాస్త్రంతో నేల రాల్చాడు.

**రావణుని యుద్ధం:-**

రావణుడు విజృంభించాడు. వానరులు పారిపోతున్నారు. రామ లక్ష్మణులతో భయంకర యుద్ధం చేస్తున్నాడు. రావణుడు విభీషణుని బల్లెం తో చంపబోగా అది గమనించిన లక్ష్మణుడు బాణవర్షం. కురిపించాడు. వెంటనే రావణుడు లక్ష్మణునిపై శక్తి అనే ఆయుధాన్ని ప్రయోగించాడు. శ్రీరాముడు శక్తిని వేడుకోగా అది తన ప్రాణ శక్తిని కోల్పోయింది. శక్తి లక్ష్మణుని తాకింది. అతడు నేల పై పడ్డాడు. రాముడు ఆ శక్తిని లాగి విరచి వేశాడు. రాముడు విజృంభించాడు. దానితో రావణుడు వెనుదిరిగాడు.

పడిపోయిన లక్ష్మణుని చూసి రాముడు విల విల లాడాడు. సుషేణుడి సూచన ప్రకారంగా హనుమ ఓషధులు తెచ్చాడు. ఓషధీ ప్రభావంతో లక్ష్మణుడు లేచాడు. ఇంద్రుడు మాతలితో పాటు తన దివ్య రథాన్ని రాముని కోసం పంపాడు. దానితో రావణుడి రథసారధి రథాన్ని పక్కకు మరలించాడు. రావణుడు తన రథ సారధిని మందలించాడు. తిరిగి రథం రాముని ముందు నిలిచింది. అగస్త్యుడు దేవతలతో అక్కడకు వచ్చి రామునికి ఆదిత్య హృదయం ఉపదేశించడం జరిగింది. రాముని బాణానికి రావణుని తలలు నేల రాలి తిరిగి మొలుస్తున్నాయి. రావణుని పై బ్రహ్మాస్త్రాన్ని వేయమని మాతలి రామునికి చెప్పాడు. రాముని బ్రహ్మాస్త్రం తో రావణ సంహారం జరిగింది.

**3.అక్షర దోషాలు-1/2   భాష, శైలి -1/2   విషయ వివరణ -3**

హనుమంతుడు దేవతలకు నమస్కరించి తన శరీరాన్ని పెంచి పెద్ద ధ్వని చేస్తూ చేతులను నడుం మీద వుంచి తోకను విదిల్చాడు. సీతను చూసి వస్తానని మహేంద్రగిరి నుండి గగనతలంలోకి ఎగిరాడు. హనుమ సముద్రంపై వెళుతుండగా సముద్రుడు సాయం చేద్దామని తనలో దాగిన మైనా కుణ్ణి పైకి రమ్మన్నాడు. హనుమ ఆ గిరి శిఖరాల పై విశ్రాంతి


*These answers are meant to be used by evaluators.

తీసి కొంటాడని సాగరుడు అనుకున్నాడు. పైకి లేచిన మైనాకుడిని చూసి తనకు అడ్డంగా వున్నాడని హనుమ తన వక్షస్థలంతో నెట్టివేశాడు. మైనాకుడు మనిషి రూపంలో గిరి శిఖరం పై నిలిచి సముద్రుడి కోరికను హనుమకు తెలిపాడు. హనుమ తనకు మధ్యలో ఆగడం కుదరదని మైనాకుని చేతితో తాకి ముందుకు సాగాడు.

సురస అనే నాగమాత హనుమను పరిక్షించాలని యత్నించి అతని సూక్ష్మ బుద్ధిని మెచ్చుకుంది. సింహిక అనే రాక్షసి హనుమను మింగాలని చూసి తానే హనుమ చేతిలో మరణించింది. హనుమంతుడు లంకను చూశాడు. రాత్రి కాగానే, పిల్లి ప్రమాణంలో తన శరీరాన్ని తగ్గించు కుని లంకలో ప్రవేశించాడు. లంకాధి దేవత లంకిణి హనుమంతుని అడ్డగించింది. హనుమ లంకను చూసి వస్తానన్నాడు. లంకిణి హనుమను అరచేతి తో కొట్టింది. హనుమ లంకిణిని ఒక దెబ్బ వేశాడు. లంకిణి కూలిపోయింది. వానరుడు వచ్చి తనను జయించి నప్పుడు రాక్షసులకు కీడు కలుగుతుందని బ్రహ్మ చెప్పాడని హనుమకు లంకిణి చెప్పింది. హనుమకు వారి ఇచ్చింది.

లంకలో ఎడమ పాదం పెట్టాడు. హనుమ లంకలో రాక్షస భవనాలన్నీ వెదికాడు. రావణుని భార్య మండోదరిని చూసి సీత అని భ్రమ పడ్డాడు. తరువాత ఆమె సీత కాదని నిశ్చయించాడు. అశోక వనంలోని సీతను చూశాడు. హనుమంతుడు రామకథను గానం చేశాడు. సీత చెట్టు మీద హనుమను చూసి ఆశ్చర్య పడింది. హనుమ చెట్టు దిగి ఆ స్త్రీని నీవెవరవు? నీవు సీతవైతే నీకు శుభం అవుతుంది అన్నాడు. తన పేరు సీత అని చెప్పింది. హనుమ తాను శ్రీరామ దూతనని చెప్పాడు. హనుమను చూసి సీత మొదట రావణుడు అని భయ ప డింది. రామదూతవైతే రాముని గురించి చెప్పు అనింది. హనుమ రాముని రూపాన్ని వర్ణించాడు. రాముడిచ్చిన అంగుళీయ కాన్ని సీతకు గుర్తుగా ఇచ్చాడు.

శ్రీరాముణ్ణి త్వరగా లంకకు వచ్చి తనను తీసికెళ్ళమని హనుమకు సీత చెప్పింది. హనుమ సీతను శ్రీరాముని వద్దకు తీసుకు వెళతానని అన్నాడు. అందుకు సీత నిరాకరించింది. రాముడు రావణుని చంపి తనను తీసికెళ్ళడం ధర్మమని చెప్పింది. హనుమంతుడు రాముడు గుర్తించే ఆనవాలునిమ్మని సీతను అడిగాడు. సీత కాకాసురుని కథ చెప్పింది. ఆమె తన దివ్య చూడామణిని హనుమకు ఇచ్చింది. ఈ విధంగా హనుమ లంకలో సీతను కలిసి వెళ్ళాడు.



*These answers are meant to be used by evaluators.
collegedunia India's largest Student Review Platform